

ఏనేగుట్టను పరిశీలించిన ఆర్డీవో 4

ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం। 22। అక్టోబరు। 2025 పేజీలు 4



# ధైర్యంగా ఉండండి

# అండగా నిలుస్తాం

2

## డీ.జీ.పీ శివధర్ రెడ్డి

కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబికులకు పరామర్శ

## ఆరుగురు సర్వేర్లకు లైసెన్స్

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 21 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలానికి చెందిన ఆరుగురు సర్వేయర్ గా లైసెన్స్ పొందారు. ఆదివారం హైదరాబాదులో శిల్పకళా వేదికలో సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ పొందిన సర్వేర్ లకు లైసెన్సులు అందించారు. లైసెన్సులు అందుకున్న వారిలో సిరికొండ మండలానికి చెందిన ఆరుగురు సర్వేర్లుగా లైసెన్సు పొందారు. తాళ్ల రామడ్గు ఈజపు సుమన్, చీమన్ పల్లి మాలవత్ దేవేందర్, సిరికొండ దేగం సురేష్, పందిమడుగు మాలవత్ నరేందర్, కొండూరు బండ రఘుపతి, హుస్సేన్ నగర్ కుమ్మరి శ్రీకాంత్ ఆరుగురు సీఎం చేతుల మీదుగా సర్వేర్లుగా లైసెన్సులు అందుకున్నారు. త్వరలోనే మండలాల్లో సేవలు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు.



## సీజన్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు

ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్ )21,
ఇందల్వాయి మండలంలోని గంగారాం తండా, తిర్మాన్ పల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి జ్వరమునకు సంబంధించి రక్త పరీక్షలు కూడా చేయడం జరిగింది. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు గైకొనడం జరిగింది. సీజనల్ వ్యాధులలో ఈగలు, దోమల వల్ల కలిగే వ్యాధులపై ప్రజలకు అవగాహన నిర్వహించడం జరిగింది.దోమల వల్ల కలిగే వ్యాధులైన మలేరియా డెంగ్యూ,చికున్ గున్యా,ఫైలేరియా, మెదడు వాపు లాంటి వ్యాధులు అరికట్టడానికి పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 100 ఇండ్ల చుట్టూ గల పరిసర ప్రాంతాలలో టెమో పాస్ స్ప్రే చేయడం జరిగింది. ఇంటింటికి జ్వరం సర్వే ఆశా కార్యకర్తలచే నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ , మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ రాజేందర్, గ్రామ కార్యదర్శి శ్రీధర్,ఆరోగ్య కార్యకర్తలు శారద ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## కప్పలవాగు లో రెచ్చిపోతున్న ఇసుక మాపియా

బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి అక్టోబర్ 21
నిజామాబాదు జిల్లా భీంగల్ మండలంలోని బడా భీంగల్ కప్పలవాగు లో రెచ్చిపోతున్న ఇసుక మాపియా పగలు రాత్రి తేడా లేకుండా అక్రమ ఇసుక తరలింపు చోద్యం చూస్తున్న అధికారులు అధికారులకు పిర్యాదు లు వెళ్లిన తుతుమంత్రాంగ, తనిఖీలు చేస్తున్నట్లు ఆరోపణలు రోజు పదుల సంఖ్యలో ఆర్మూర్ బ్రాహ్మణపల్లి ఒడ్డెర కాలనీ కి ఇసుక తరలింపు నిన్న ఉదయం బడా భీంగల్ వద్ద మరియు గాంధీ నగర్ వద్ద ట్రాక్టర్ లు పట్టుకొని వదిలేసినట్లు సమాచారం ఎన్ని పిర్యాదు లు వెళ్లిన అక్రమా ఇసుకకు అడ్డుకట్ట వేయకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న స్థానికులు. అధికారుల నిర్లక్ష్యమే కారణం అని అంటున్నారు



# ధైర్యంగా ఉండండి...అండగా నిలుస్తాం

**డీ.జీ.పి బి. శివధర్ రెడ్డి**
**కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబీకులను పరామర్శించిన డీ.జీ.పి**
**పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇళ్ళ పట్టాలు అందజేత**
**పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే, కలెక్టర్, ఐ.జీ, సీ.పి**



నిజామాబాద్ రూరల్ అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి) ప్రభుత్వం, పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని, ధైర్యంగా ఉండాలని రాష్ట్ర డీ.జీ.పీ బి.శివధర్ రెడ్డి బాధిత కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబీకులకు భరోసా కల్పించారు. నిజామాబాద్ నగరంలో ఇటీవల రియాజ్ అనే నేరస్థుడిని అరెస్టు చేసి తీసుకువస్తున్న క్రమంలో హత్యకు గురైన సీ.సీ.ఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబీకులను మంగళవారం డీ.జీ.పీ శివధర్ రెడ్డి మల్టీ జోన్ ఐ.జీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తదితరులతో కలిసి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆదేశాల మేరకు తాను వచ్చానని వారికి వెల్లడించారు. కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ హత్యకు గురైన సంఘటన దురదృష్టకరమని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తపర్చారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ. కోటి ఎక్స్ గ్రేషియాతో పాటు 300 గజాల ఇంటి స్థలం, పెన్షన్, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని ప్రకటించిందని డీ.జీ.పీ గుర్తు చేశారు. అనంతరం కమిషనరేట్ కార్యాలయంలో పోలీసు అమరవీరుల 9 కుటుంబాలకు డీ.జీ.పీ బి.శివధర్ రెడ్డి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిలతో కలిసి ఇళ్ళ పట్టాలను పంపిణీ చేశారు. నిజామాబాద్ జిల్లాలో 1989 నుండి ఇప్పటివరకు 18 మంది పోలీసులు అమరులయ్యారని, వారిలో 9 కుటుంబాలకు ఇందల్వాయి మండలం గన్నారం శివారులో 300 గజాల చొప్పున ఇంటి స్థలాలు అందించడం జరుగుతోందని డీ.జీ.పీ వెల్లడించారు. మిగతా 9 కుటుంబాలు కూడా ముందుకు వస్తే, వారికి సైతం అదే ప్రాంతంలో నివేశన స్థలాలు అందించడం జరుగుతుందని సూచించారు. ఈ మేరకు సంసిద్ధత తెలిపిన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి పోలీసు శాఖ తరపున డీ.జీ.పీ కృతజ్ఞతలు తెలిపారు.

**ఆసిఫ్ కు హోంగార్డు ఉద్యోగం ఇవ్వాలి : ఎమ్మెల్యే భూపతిరెడ్డి**

కాగా, అనేక కేసుల్లో నిందితుడిగా ఉన్న కరుడుగట్టిన నేరస్తుడు రియాజ్ ను పట్టుకునే ప్రయత్నంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సారంగాపూర్ యువకుడు సయ్యద్ ఆసిఫ్ కు వీలైతే పోలీసు శాఖలో హోంగార్డు ఉద్యోగం కల్పించాలని ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రతిపాదించారు. దీనిపై డీ.జీ.పీ శివధర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే రాష్ట్ర పోలీసు శాఖలో హోంగార్డు పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ వెలువరించనుందని, ఆ సందర్భంగా సయ్యద్ ఆసిఫ్ కు హోంగార్డు ఉద్యోగం కల్పించేలా కృషి చేస్తామని అన్నారు. అంతకుముందు సుభాష్ నగర్ లోని పోలీస్ విశ్రాంతి గృహం వద్దకు చేరుకున్న డీ.జీ.పీ శివధర్ రెడ్డిని ఐ.జీ చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, సీ.పీ సాయి చైతన్య తదితరులు పూల మొక్కలు అందించి ఘనంగా స్వాగతం పలుకగా, డీ.జీ.పీ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.

# కానిస్టేబుల్ ప్రమోద్ ప్రాణత్యాగం వెనకట్టలేనిది

**నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి**



నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 21 (ప్రజా జ్యోతి)
పోలీసు అంటే సమాజంకి ఒక నమ్మకం,భరోసా,విధి నిర్వహణలో ఒక్కసారి ప్రాణాలు సైతం ఫణంగా పెట్టాల్సి వచ్చిన వెనుకడుగు వేయరని, నెత్తురు చిందిస్తున్న మన రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులుఎందరో ఉన్నారని, విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించుకోవడం మన అందరి కర్తవ్యం అని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. నిజామాబాద్ నగరంలోని పోలీస్ కమిషనరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి మాట్లాడుతూ పోలీసు సేవలు మరువలేనివని అన్నారు. గత మూడు రోజుల కిందట సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ ప్రాణాలకు తెగించి రియాజ్ అనే దొంగను పట్టుకోవడంతో రియాజ్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ పై దాడి చేసి చంపడం జరిగిందని ప్రమోద్ కుమార్ ప్రాణాలు తెగించి, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం జరిగిందని బాధాకరమన్నారు పోలీస్ సిబ్బంది పిల్లలకు ప్రత్యేక విద్యా సంస్థలు ఏర్పాటు చేశామని, అందులో భాగంగా పోలీస్ పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందించే ఉద్దేశంతో రంగారెడ్డి జిల్లా మంచి రేవులలో "యంగ్ ఇండియా పోలీసులు స్కూల్" ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు. పడకల్, కోరట్ పల్లి గ్రామాల్లో జరిగిన మావోయిస్టు ఎన్కౌంటర్ లల్లో అమరవీరులైన పోలీసు కుటుంబాలకు, వివిధ విధి నిర్వహణలో అమరులైన 19 పోలీస్ కుటుంబాలకు 200 గజాల స్థలం కావాలని నిజామాబాద్ సీపీ సాయి చైతన్య నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకుల పల్లి భూపతి రెడ్డి గారికి కోరడంతో, సానుకూలంగా స్పందించి, నిజామా బాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఇందల్వాయి టోల్ గేట్ సమీపంలో అమరవీరులైన పోలీస్ కుటుంబాలకు భూమిని కేటాయించడం జరిగింది, మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో స్థల పట్టాలను అందజేయడం జరిగింది. అమరుల పోలీస్ కుటుంబాలకు స్థల పట్టాలు అందజేస్తూ, గిఫ్ట్ బాక్స్ లో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి, అడిషనల్ డీజీపీ ఇంటలిజెన్స్ విజయ్ కుమార్, ఐజి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, నిజామాబాద్ సిపి సాయి చైతన్య, పోలీస్ అమరవీరుల కుటుంబాలు, పోలీస్ సిబ్బంది తదితరులు. పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన దీపావళి సంబరాలు

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 21 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో సోమవారం రాత్రి అంబరాన్నంటిన దీపావళి సంబరాలు. వాడవాడల దీపావళి సంబరాలు టపాసులు వెలుగులతో సిరికొండ మెరిసిపోయింది. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం జీఎస్టీ తగ్గడంతో ఆనందంతో ప్రజలు టపాస్ కాయలు పేలుస్తున్నారు. ముందుగా లక్ష్మీ పూజలు నిర్వహించి టపాసులు కాల్చారు. లక్ష్మీ పూజలు నిర్వహించిన శ్రీకాంత్ శర్మ పంతులు మాట్లాడుతూ.. దీపావళి ఎందుకు జరుపుకుంటారు? ఏ విధంగా జరుపుకుంటారు? అన్నది దీపావళి విశిష్ట గురించి వివరించారు. లక్ష్మీ పూజ ఎందుకు జరుపుకుంటారు వివరించారు. విశ్వావత నామ సంవత్సరం ఆశ్వయుజ బౌల నరక చతుర్దశి ఉదయం నరక చతుర్దశి దీపారాధన చేసి కొత్తగా పెళ్లయిన వారు అల్లుళ్లు అత్తగారిల్లులకు వెళ్లి ఆతిథ్యాలు అందుకుంటారు. సాయంత్రం వ్యాపారస్తులు కుటుంబీకులు



లక్ష్మీ పూజలు నిర్వహిస్తారు. దీపాలు వెలిగించి టపాకాయలు ఆనందోత్సవాల మధ్య కాలుస్తారు. ద్వాపర యుగములో నరకుడు అనే రాక్షసుడు ఘోరమైన అకృత్యాలు చేస్తూ వారి రాజ్యంలో ప్రజలను పీడిస్తుంటాడు నరకుడు భూదేవి కుమారుడు. సత్యభామ చేతిలో హతమైతాడు. రాజ్యంలో హింసలు పెట్టి నరకాసురుడు సత్యవామ చేతిలో చనిపోయాడని తెలిసి నగరము రాజ్యము అంతపురం అంతట, దీపావళి సంబరాలు జరుపుకుంటున్నారు. దీపాలు వెలిగించడంతో చీకటి పోయి వెలుగు వచ్చిందని అంబరాన్ని అంటే ఎలా సంబరాలు జరుపుకున్నారని అదే ఆనవాయితీగా వస్తుందని శ్రీకాంత్ పంతులు తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో వ్యాపారస్తులు గృహస్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నిజామాబాద్ రూరల్ అక్టోబర్, 21 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ ధర్పల్లి మండలం రేకులపల్లి గ్రామంలో రైతుల సౌకర్యార్థం వరి పిపిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాయబ్ తాసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మంగళవారం ప్రారంభించారు.రైతుల నుండి పంటలను సకాలంలో సేకరించి ప్రభుత్వం నిర్ధేశించిన మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి ఈ కేంద్రం ఏర్పాటు చేయబడిందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్పల్లి డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంఆర్ఐ రాజేశ్వర్ పాల్గొని రైతులతో మాట్లాడారు. అధికారులు మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన పంటలను సమీప పీ పీ సి కేంద్రానికి తీసుకురావాలని, తూకం వేయించేటప్పుడు తగిన రసీదులు తీసుకోవాలని, తడిసిన ధాన్యాన్ని ఎండబెట్టి మాత్రమే కేంద్రాలకు ఇవ్వాలని సూచించారు.రైతుల ఉత్పత్తిని ప్రభుత్వం నిర్ధేశించిన కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడమే లక్ష్యమని, ఎటువంటి మధ్యవర్తులు లేదా అవకతవకలు చోటుచేసుకోకుండా అన్ని చర్యలు తీసుకున్నామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘాల ప్రతినిధులు, గ్రామ మాజీ ఉప సర్పంచ్, రైతులు, పి పి సి సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. గ్రామంలోని రైతులు పంట కొనుగోలు కేంద్రం ప్రారంభం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.



## మాక్లూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఐజి

మాక్లూర్ అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి )
మండల కేంద్రంలోని నూతన పోలీస్‌స్టేషన్‌ను మల్టీ జోన్–1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పనితీరు, వారికి ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. ఆయన వెంట నిజామాబాద్ కమిషనర్ సాయి చైతన్య, నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, స్థానిక ఎస్సై రాజశేఖర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## విధి నిర్వహణలో అసువులు బాసిన అమరుడికి ఘన నివాళి

రెంజల్, అక్టోబర్ 21 ( ప్రజాజ్యోతి) :
రెంజల్ మండలం నీలా గ్రామంలో మంగళవారం రోజున విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించి వీర మరణం పొందిన ప్రమోద్ కు గ్రామంలో గల ప్రధాన కాలనీలా గుండా తిరుగుతూ ప్రమోద్ అమరహై అంటూ నినాదాలు చేస్తూ ఘనంగా కొవ్వొత్తుల తో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది ప్రజల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతారని కొనియాడారు. విధి నిర్వహణలో భాగంగా ప్రమోద్ నేరస్తుని తరలించే క్రమంలో వీర మరణం పొందారని తెలిపారు. వీర మరణం పొందిన ప్రమోద్ కు శ్రద్ధాంజలి ఘటించి ఆత్మ శాంతించాలని ఆ దేవుని ప్రార్థించి కొవ్వొత్తు ర్యాలీతో నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బాబు, రావు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గైని వినోద్, ప్రశాంత్, ప్రవీణ్, గంగాకృష్ణ, గంగాధర్, శివ, ప్రకాష్, సాయిలు, భూమన్న, పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి పై కేసు

నాగిరెడ్డిపేట్,అక్టోబర్21(ప్రజాజ్యోతి):
పొలిసు విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం వాజీద్ అనే కానిస్టేబుల్ సోమవారం రాత్రి పేకాట స్థావరాలపై దాడి చేసే సమయంలో గోపాల్ పెట్ గ్రామానికి చెందిన బాషమియా దురుసుగా ప్రవర్తించి విధులకు ఆటంకం కలిగించాడని కానిస్టేబుల్ వాజీద్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.

## భూ భారతి సమస్యలపై స్పందించని తహసిల్దార్

**- భూ భారతిని నీరుగారిస్తున్న తహసిల్దార్**

**- తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు గోత్రాల శివశంకర్**

భిక్కనూరు అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు గోత్రాల శివ శంకర్ మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో ధరణి నీ రూపొందించగా ప్రస్తుత ప్రభుత్వం భూభారతి గా పేరు మార్చి వాటిపై వస్తున్న ఫిర్యాదులను పట్టించుకోకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశాడు. రైతుల కొరకు ఏర్పాటు చేసిన భూభారతిలో రైతుల సమస్యలను పరిష్కరించకపోగా, చెప్పులు అరిగేలాగా తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని,రెక్క ఆడితే కానీ డొక్కా ఆడని రైతులు వ్యవసాయం చేయాలా కార్యాలయాలు చుట్టే తిరగాలా అని ప్రశ్నించాడు.అదేవిధంగా విద్యార్థులకు సంబంధించిన చిన్న చిన్న పనులను కూడా వాయిదా వేస్తు, నిమ్మకు నీరెత్తనట్టుగా తాసిల్దార్ సునీతాదేవి వ్యవహరిస్తుందని ఆయన మండిపడ్డాడు.మండలంలోని భూభారతి సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశాడు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

భిక్కనూరు అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి)

భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన రైతు హరి భూమయ్యకు ఆయన కొడుకుకు మధ్య గత ఆరు నెలలుగా కుటుంబ కలహాలు నెలకొనడంతో, తీవ్ర మనస్థాపానికి గురైన భూమయ్య మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో తన వ్యవసాయ పొలం వద్ద ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. ఈ సంఘటన స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించగా, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## పేకాట స్థావరలపై పోలీసుల దాడులు

సదాశివనగర్ అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి)

మండలంలోని గ్రామాల్లో జూదాన్ని అరికట్టే ఉద్దేశంతో సదాశివనగర్ పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. సోమవారం రాత్రి పేకాట ఆడుతున్న 17 మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి పేక ముక్కలు, నగదు, సెల్ఫోన్లు, మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై పుష్పరాజ్ తెలిపారు. ఉత్తునూర్ లో 9మంది, భూ%శీ%పల్లి లో నలుగురు, కుప్రియాల్ లో నలుగురు పట్టుబడ్డారు. వారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. జూదం ఇతర చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## జూద స్థావరాలపై దాడులు

ఎల్లారెడ్డి,అక్టోబర్– 21 (ప్రజా జ్యోతి ): ఎల్లారెడ్డి మండలంలో దీపావళి పండగ సందర్భంగా పేకాట స్థావరాలపై దాడులు చేసి ఆరు కేసులు నమోదు చేసి.. పేకాట ఆడుతున్న 51 మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు. మంగళవారం ఎస్సై మాట్లాడుతూ.. దీపావళి పండగను పురస్కరించుకొని ఎల్లారెడ్డితోపాటు మండలంలోని లింగారెడ్డిపేట్, మల్కాపూర్, కళ్యాణి, వెలుట్లపేట, మౌలాన్ ఖేడ్ మరియు సాతేలి గ్రామాలలో పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకొని వారిపై ఆరు కేసులు నమోదు చేసి.. వీరి వద్ద నుంచి రూ. 27,780 నగదు, 26మొబైల్ ఫోన్లు, 11 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మండలంలో పేకాట ఆడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.



## పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ

గాంధారి అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి)
పోలీసు అమరవీరుల దినోత్సవం (అక్టోబర్ 21) సందర్భంగా గాంధారి మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్మారకార్థం రెండు నిమిషాల మౌనం పాటించారు.ఎస్.ఐ. ఆంజనేయులు మాట్లాడుతూ ు దేశ భద్రత కోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసు సిబ్బందిని స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకమని, యువతలో దేశభక్తి భావన పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు, హెూమ్‌గార్డులు, స్థానిక ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.




## పోలీసుల అమరవీరుల దినోత్సవం

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 21
బీబీపేట మండల కేంద్రంలో గల పోలీసు స్టేషన్లో మంగళ వారం రోజున పోలీసుల అమరవీరుల దినోత్సవంను నిర్వహించారు.ఈ సందర్భంగా విధి నిర్వహణలో అమరులైన పోలీసులను స్మరించుకుంటూ రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్సై ప్రభాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలు పట్టివేత

బీబీపెట్ మండల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 21
బీబీపేట మండల కేంద్రంలో ఎస్సై ప్రభాకర్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో గల పెద్దమ్మ గుడి వద్ద వాహనాల తనిఖీ చేయగా %ూ్రా 03ళ 9520,ాజూ 29 ఎదీ% 3973 గల రెండు లారీలను ఆపి డ్రైవర్లను లారీలకు సంబంధించిన పత్రాలు చూయించమని అడగగా డ్రైవర్ల వద్ద సరైన పత్రాలు లేకపోవడంతో అట్టి లారీలను తనిఖీ చేయగా అందులో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని తేలింది. డ్రైవర్లను విచారించగా ఇట్టి ఇసుకను ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా కరీంనగర్ జిల్లా ఉతూర్ క్వారీ నుండి దొంగతనంగా తీసుకొస్తున్నామని తెలిపారు. ఇట్టి లారీలను పోలీస్ స్టేషన్లో పెట్టి సీజ్ చేయడం జరిగింది. ఎలాంటి వాహనాలు అయినా సరే వాహనానికి సంబంధించిన పత్రాలు ఉండాలని సూచించారు. సరైన పత్రాలు లేకపోతే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని ఎస్సై ప్రభాకర్ తెలిపారు.



# ఏనేగుట్టను పరిశీలించిన ఆర్డీవో

## –కెపిసి సంస్థకు నోటీసులు జారీ



నాగిరెడ్డిపేట్,అక్టోబర్21(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం గ్రామంలో గల ఏనేగుట్టనుంచి అక్రమంగామొరం తవ్విన ప్రాంతాన్ని మంగళవారం ఎల్లారెడ్డి ఆర్డీవో పార్ధసింహారెడ్డి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారి 765–డి నిర్మాణ పనుల్లో భాగంగా కెపిసి కాంట్రాక్టర్ ఎలాంటి అనుమతులు లేకుండా పోచారం గ్రామా శివారులో మొరం తవ్వుతుండడంతో ఆదివారం గ్రామస్థులు అడ్డుకోగా,విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి ఆర్డీవో సిబ్బందితో కలిసి గుట్టవద్దకు వెళ్లారు.గత నెల పోచారం ప్రాజెక్ట్ కు భారీ వరద వచ్చి రోడ్డు కొట్టుకుపోవడంతో ఈ గుట్టనుంచి మొరం కోసం అనుమతి ఇచ్చామని,దానిని అలుసుగా తీసుకున్న కెపిసి సంస్థ ఈ గుట్టనుంచి అక్రమంగా మొరం తవ్వుతు వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారని దింతో ఈ సంస్థకు మంగళవారం షోకాజ్ నోటీసులు జారీ చేశామని,మూడు రోజుల్లో నివేదికను సమర్పించాలని సూచించామన్నారు.ఈ నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేస్తామని,ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం చర్యలు తీసుకుంటామని అయన తెలిపారు.అనంతరం మాల్తుమ్మెద గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు.. అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసి రైతులకు నష్టం జరకుండా తూకం వేసిన వెంటనే ధాన్యంను రైస్ మిల్లుకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.అకాల వర్షల వల్ల ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందజేయాలని ఆర్డీవోకు రైతులు కోరారు .అయన వెంట తహశీల్ధార్ శ్రీనివాస్,ఆర్ఐ మహమ్మద్,కాంగ్రెస్ పార్టీ పోచారం గ్రామా అధక్షుడు కిరణ్ కుమార్ ఉన్నారు.

## గ్లోబల్ అయోడిన్ డెఫిషియన్సీ డే



భిక్కనూరు అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి)

భిక్కనూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం గ్లోబల్ అయోడిన్ డెఫిషియన్సీ డే సందర్భంగా వైద్య విస్తరణాధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా అయోడిన్ లోపం వల్ల కలిగే సమస్యలను గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. అయోడిన్ కలిగిన ఉప్పు ఆరోగ్యానికి మంచి మిత్రుడు తో సమానమని, అయోడిన్ లోపం వల్ల మెడ ఉబ్బరం,బుద్ధి తగ్గిపోవడం, బలహీనత, అలసట, గర్భిణి స్త్రీలలో మృత శిశువు జననం, పిల్లల్లో వికలాంగత,లాంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. అదేవిధంగా అయోడిన్ వల్ల ప్రయోజనాలు.. మెదడు అభివృద్ధికి దోహదపడుతుందని,శరీరక ఎదుగుదలకు తోడ్పడుతుందని,రోగా నిరోధక శక్తిని పెంచుతుందని, గర్భిణీ స్త్రీలు మరియు పిల్లల ఆరోగ్యల్ని కాపాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి




ఎల్లారెడ్డి, అక్టోబర్–21(ప్రజా జ్యోతి)విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితేఎల్లారెడ్డి మండలంలోని కళ్యాణి గ్రామానికి చెందిన బండారి దుర్గయ్య అనే (42) తను ఉండే ఇల్లు ఒక వైపు కూలిపోవడంతో పెద్ద రంధ్రం ఏర్పడినది. ఆ కూలిపోయిన రంధ్రం గుండా ఇంట్లోకి కోతులు తరచుగా వస్తున్నాయని అట్టి కోతులు ఇంట్లోకి రాకుండా జె వైర్ ని అడ్డుగా చుట్టినాడు, అయినా కోతులు లోపలికి వస్తున్నాయని లోపలికి రాకుండా ఆ జె వైరుకు కరెంటు సరఫరా ఇవ్వగా సోమవారం మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు అట్టి జె వైర్ తెగిపోయింది అని మరమ్మత్తు చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తలిగి అక్కడే పడి చనిపోయినాడు అని అతని భార్య కిష్టవ్వ ఫిర్యాదు మేరకు ఎస్ఐ మహేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పేకాట స్థావరాలపై పోలీసుల మెరుపు దాడి

## –23 మంది కేసు నమోదు...



నాగిరెడ్డిపేట్,అక్టోబర్21(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం రాత్రి పేకాట స్థావరాలపై దాడి చేసినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గుట్టు చప్పుడు కాకుండ పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు ఆత్మకూరు గ్రామంలో 8 మంది, బొల్లారంలో 8 మంది, గోపాల్‌పేటలో ఏడుగురి పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించామని,ఈ దాడుల్లో 23మంది పేకాట రాయుళ్లను పట్టుకుని వారి వద్ద నుంచి రూ.27,160 నగదు స్వాధీనం చేసుకున్నట్లు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# మాకొద్దు సారు. ..ఈ మంచినీళ్లు

నాగిరెడ్డిపేట్,అక్టోబర్21(ప్రజాజ్యోతి)బీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించే సురక్షిత మంచినీరు అయినా మిషన్ భగీరథ నీళ్లు వద్దని నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామస్థులు పంచాయితీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా గ్రామ ప్రజలు మిషన్ భగీరథ నీరు రంగుమారి వస్తుందని,ఈ నీటిలో పాకురుతో పాటు బురద నీరు వస్తుదని ఈ మంచినీళ్లు మా కొద్దు మహాప్రభో అని,ఈ నీటిని త్రాగడం ద్వారా అలెర్జీ వస్తుదని,జ్వరాలు రావడం జరుగుతుందని ఈ నీటిని గ్రామంలోని వాటర్ ట్యాంక్ కు అందించవద్దని పంచాయతీ కార్యదర్శి తిరుపతికి వినతి పత్రంలో పేర్కొన్నారు. అనంతరం పంచాయితీ కార్యదర్శి గ్రామస్థులతో కలిసి వాటర్ ట్యాంక్ కు పైకి వెళ్లి నీటిని పరీక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

